


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 183 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 07 అక్టోబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక 14న కౌంటింగ్.. అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6(సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహి స్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తు న్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయ నున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తు న్నారు. నోటి ఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24-
పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.

## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి

# ఊరట



- -బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత
- -హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం
- -సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

న్యూఢిల్లీ,అక్టోబర్6 (సమయజ్యోతి):

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

# సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

## చీఫ్ జస్టిస్‌పై న్యాయవాది దాడికి యత్నం



న్యూఢిల్లీ,అక్టోబర్6 (సమయజ్యోతి):

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ న్యాయవాది యత్నించాడు. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్న వారంతా కలవరపాటుకు గురయ్యారు. సుప్రీంకోర్టు లో కేసు విచారణలో భాగంగా వాదనలు

మిగతా 3 లో

## వైద్యశాస్త్రంలో విశేష కృషి

### ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6(సమయజ్యోతి):

వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో

# జూబ్లీహిల్ టిక్కెట్ బిసికే దక్కుతుంది

## మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం

న్యూఢిల్లీ,అక్టోబర్ 6(సమయజ్యోతి):



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వందశాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణేశ్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ కూడా రావడంతో అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి వెళతామన్నారు.



## జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నం

### దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు

### ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా

మిగతా 8 లో

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

2లో


- -రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- -నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- -నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- -90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- -ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫోటోలు
- -ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- -అందులో 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు
- -షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం





# పరిశ్రమలు పెట్టే వారికి అన్నరకాల మద్దతు

- -హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం
- -రూ.9000 కోట్ల భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం-సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ







## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...కటింగ్ మాస్టర్

### రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం

### మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు

### సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):

రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని

మిగతా 2 లో

# శబరిమలై పాదయాత్ర బృందానికి అన్నదానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నుంచి సుమారు 1400 కిలోమీటర్ల దూరాన ఉన్న శబరిమలై కి పాదయాత్ర ద్వారా తరలిన అయ్యప్ప స్వాముల భక్త బృందానికి పోతుగల్ సహకార సొసైటీ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతకు అయ్యప్ప భక్తులు మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు కృతజ్ఞతలు తెలిపారు.



# సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు చెల్లించాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరి సన్న రకం ధాన్యాన్ని విక్రయించిన రైతులకు బోనస్ మొత్తం నాలుగు కోట్ల 62 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి గుంటి వేణు పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో కంచర శ్రీనివాసు అధ్యక్షతన సిపిఐ గ్రామ శాఖా జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్, నాయకులు బాబు, రాజేందర్, శంకర్, బాలయ్య, మల్లయ్య, కమలాకర్, చందు, బాలరాజు, కనకయ్య, ప్రభాకర్, మల్లన్న పాల్గొన్నారు.




# విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

ఉట్నూరులోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ హరిత ఆధ్వర్యంలో అధ్యాపకురాలు బుర్ర మానస, మండలంలోని టక్కు గూడ, శాంపూర్ గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటింటికి వెళ్లి, గురుకుల కళాశాలలో, గురుకులాల్లో నిర్వహిస్తున్న విద్య, విద్యాయేతర పలు కార్యక్రమాలు ఇంపాక్ట్ మీటింగ్, ఇగ్నైట్ ఫెస్ట్, రాక్ క్లైమ్బింగ్, భోజనం, ఆటలు, భారత్ దర్శన్ గురించి అవగాహన కల్పించారు. పండుగ సెలవుల అనంతరం కళాశాల పునః ప్రారంభం రోజున తమ విద్యార్థులను కళాశాలకు పంపించాలని తెలిపారు.



# టెన్త్ టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుడు పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి జనపాల శంకరయ్య, పెద్దల స్మారకార్థం నగదు ప్రోత్సాహకాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం దూరం మనోహర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# మోగిన బీహార్ ఎన్నికల నగారా

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6(సమయజ్యోతి):**

బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల పక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్దులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎంలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

# పరిశ్రమలు పెట్టే వారికి అన్నరకాల మద్దతు

## -హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం

### -రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం-సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ఎ÷-లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు.ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్చరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్చరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి.హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# వైద్యశాస్త్రంలో విశేష కృషి

## ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

మొదటిపేజీ తరువాయి

మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

# సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

మొదటిపేజీ తరువాయి

జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. అనంతరం తన విచారణను కొనసాగించారు. ఘటనకు కారణమైన న్యాయవాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...కటింగ్ మాస్టర్

మొదటిపేజీ తరువాయి

మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు. రెండు నెలల పింఛన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మీ పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా' అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# జి ఎస్ టి తగ్గింపు పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

**సమయజ్యోతి అక్టోబర్ 6 తాళ్లపూడి**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జి ఎస్ టి 2.0 ధరలతో పేద , మధ్య తరగతి వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ప్రతి నెలా ఒక కుటుంబాని కి సుమారు 1500 రూపాయల వరకు ఆదా అవుతుందని శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ తెలిపారు. పాఠశాల విద్యా శాఖ ఉన్నత అధికారుల ఉత్తర్వులు మేరకు సోమవారం పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం వక్తృత్వం మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ ఇంచార్జ్ కె కరుణ ఉపాధ్యాయులు ఆలీ, విజయ్, గంగారత్నం,మేరీ కిరణ్మయి, చంద్రమాలిక, చంద్రిక పాల్గొన్నారు.



# రవి కుమార్ కు ఉత్తమ సపోర్టివ్. ఉపాధ్యాయ పురస్కారం...

**సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ**

హన్మకొండ మండలం లోని పలి వేలుపుల ప్రాథమిక పాఠశాల లో హెడ్ మాస్టర్ గా పనిచేస్తున్న వెనిశెట్టి రవికుమార్ కు అరుదైన జాతీయ పురస్కారం లభించింది అక్టోబర్ 5 న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లోబల్ జ్ఞాన అకాడమీ దేశ వ్యాప్తంగా వివిధ అంశాల్లో ప్రతిభ కన బర్చిన 32 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందచేశారు. ఇందులో భాగంగా టాప్ - 12 మంది ఉపాధ్యాయుల్లో రవికుమార్ 5 వ స్థానం పోంది.. జాతీయ స్థాయి.. ఉత్తమ ‘ సపోర్టివ్ ‘ ( సేవలు అందించడం ) అవార్డు కు ఎంపిక చేసారు. విద్యార్థుల్లో సృజ్ఞత్మాకత, విలువలు పెంపొందించడం, ఏకో క్లబ్ ద్వారా మట్టి వినాయకులను తయారు చేపించడం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, మొక్కలు నాటడం గతం లో రాష్ట్ర పతి పురస్కారం పొందడం, స్వచ్ఛంద సేవల్లో చురుకుగా పాల్గొని సహాయాన్ని అందిచడం మరియు ఇటీవల నిర్వహించిన విద్యా మేళా లో తెలుగు భాష కు సంబందించిన ప్రదర్శన కు.. మండల స్థాయి లో ప్రధమ బహు మతి రావడం, 2023 వ సంవత్సరం లో జాతీయ స్థాయి లో హన్మకొండ కేంద్రంగా కలాం ఎక్సెలెన్స్ అవార్డుల కార్యక్రమం




నిర్వహించి నందుకు గాను.. ఈ అవార్డు కు ఎంపిక చేసినట్టు ఫౌండర్.. రుక్సానా బేగం. తెలిపారు. ఈ కార్యక్రమం కడప లోని కె. ఎస్. ఆర్. ఎంఇంజనీరింగ్ కళాశాల లో ఆదివారం ( 5/10/25) మధ్యాన్నం జరిగింది.ఈ కార్యక్రమం లో పోతన సాహితీ పీఠంఅధ్యక్షులు శంకర్, ఇడుపుల పాయ త్రిబుల్ ఐటీ డైరెక్టర్గుప్తా, జ్యూరీ సభ్యులుసమతా నాయుడు.కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ కు చెందిన ఉపాధ్యాయులు తదితరులు .. పాల్గొన్నారు రవికుమార్ కి జాతీయ పురస్కారం రావడం అభినందనీయం అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు మరెన్నో అవార్డులు సొంతం చేసుకుని మరింతగా ఎదగాలని సతీష్ రెడ్డి అన్నారు

# అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

**సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ**

హనుమకొండ జిల్లా గోపాల్పూర్ అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి అధ్యక్షులుగా నల్లూరి మధుసూదన్ ప్రధాన కార్యదర్శిగా జాటోత్ రతన్ సింగ్ కోశాధికారిగా ఉప్పల తిరుపతి రెడ్డి లు ఎన్నికయ్యారు అరుణోదయ కాలనీ వెల్ఫేర్ సొసైటీ పలు కాలనీలకు ఆదర్శంగా నిలుస్తుందని అరుణోదయ కాలనీ వెల్ఫేర్ సొసైటీ మాజీ అధ్యక్షులు బొట్ల ఆంజనేయులు అన్నారు అరుణోదయ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ కాలనీలోని పలు సమస్యలు దశలవారీగా పరిష్కారం చేయడం జరిగిందని పలు ఖాళీలకు సిసి రోడ్లు డ్రైనేజ్ అదేవిధంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటులో కాలనీ ముందంజలో ఉందని పేర్కొన్నారు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు అభినందనలు తెలిపారు ఎన్నికల అధికారులుగా డాక్టర్ ముంజం శ్రీనివాస్ ఆచార్య ప్రద్యుమ్న వ్యవహరించారు పాత కమిటీలో కీలకంగా వ్యవహరించిన అధ్యక్షులు బొట్ల ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఇనుగాల సుదర్శన్ కోశాధికారి వి తిరుపతి రెడ్డి గౌరవ అధ్యక్షులు పోరిక రాజారాం నాయక్ ఉపాధ్యక్షులు పంజాల ప్రతాప్ కామిడి సతీష్ రెడ్డి కార్తీక్ ఫరూక్ రాజా రెడ్డి శ్రీపాల్ రెడ్డి సబ్బని శ్రీనివాస్ రమేష్ శివ కుమార్ అనిల్ ఉపేందర్ కేశవ రెడ్డి నూతన కమిటీ సభ్యులను అభినందించారు



# ఎన్నికలు పకడ్బందిగా నిర్వహించాలి

**సమయజ్యోతి న్యూస్ అక్టోబర్ 06 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రం లోని ఎం పి డీ ఓ కార్యాలయం లో స్థానిక సంస్థల ఎన్నికలలో బాగంగా బోథ్, బజార్ హత్నూర్, సోనాల మండలాలకు చెందిన ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందిగా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించరు ఈ కార్యక్రమంలో ఎం పి డీ ఓ లు రమేష్, రాజేశ్వర్ శ్రీనివాస్ ఎం పి ఓ లు అతుల్ కుమార్ ,మహేందర్ రెడ్డి, శిక్షకులు రమాకాంత్, రాజా శంకర్ పాల్గొన్నారు



# అకాల వర్షాలకు సోయా పంట తీవ్ర నష్టం

**సమయజ్యోతి న్యూస్ అక్టోబర్ 06**



**బజార్ హత్నూర్ బోథ్**

అకాల వర్షాలకు సోయా పంట కోత సమయంలో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సోయా పంట కోసి పోగు చేసే అవకాశం లేకుండా పోయింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కోసిన మెదలు తడిసిపోయినవి అని పేర్కొన్నారు వర్షాలకు దన్నూర్ బి గ్రామంలోని వాగు పొంగి పొర్లింది సోయా పంట నష్ట పరిహారం అందించాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# మూగ జీవాలకు అండగా ఆదర్శ మనతరం సొసైటీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

ఎప్పుడూ ఎవరికి కష్టం వచ్చిన ముందు ఉండే ఆదర్శ మనతరం సొసైటీ సభ్యులు ఈ రోజు బాలాజీ నగర్ సమీపంలో గోమాత మాతృత్వ సమయంలో ఇబ్బంది పడటం గమనించిన సభ్యులు హుటా హుటిన స్పందించి సంచార పశు వైద్య శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి తమ దాతృత్వతను చాటుకున్నారు , అలాగే స్పందించిన పశు వైద్య బృందం అధికారులు వెంటనే అక్కడకు చేరుకొని వైద్య సేవలు అందించారు, కాగా తల్లి ఆవు ప్రాణం కాపాడగలిగిన లెగ దూడ ను రక్షించలేక పోయారు, ఈ కార్యక్రమంలో ఆదర్శ మనతరం సొసైటీ ఉపాధ్యక్షుడు లింగంపల్లి శేషికాంత్, సభ్యులు అఖిల్ యాదవ్, ప్రణయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు





# నియోజకవర్గంలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలి: ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ సత్తా చాటాలని నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణములో జరిగిన కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఎంపీటీసీ స్థానాలకు ముగ్గురు చొప్పున పేర్ల జాబితాను రూపొందించాలని ఆదేశించారు. గెలిచే అవకాశం ఉన్న వారికే టికెట్



కేటాయింపులో ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి ప్రకాష్, ఆలూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర విజయ్, ఆర్మూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నారెడ్డి, డొంకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమేష్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మారా చంద్రమోహన్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఇస్సపల్లి జీవన్, పట్టణ మాజీ చైర్మన్ పవన్ పండిట్, వెంకటరామిరెడ్డి, నాయకులు వెంకటేష్, మాక్లూర్ సొసైటీ చైర్మన్ అశోక్, లిఫ్ట్ చైర్మన్ భోజ రెడ్డి, జితేందర్ రెడ్డి, మారుతీ రెడ్డి, పీర్ సింగ్, వినోద్, గంగాధర్ గౌడ్, గంగారెడ్డి, సాయినాథ్ గౌడ్, యాళ్ళ సాయి రెడ్డి, చుక్క శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదారుల సమస్యలు పరిష్కరించాలి

## ఎస్సైలను ఆదేశించిన సిపి సాయిచైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్సైలకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 18 అర్జీలను స్వీకరించి, వాటిని విచారించి పరిష్కరించాలని, ఎస్ఐలను ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు !

ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేద న్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షిం చాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తు న్నాయి. ఒకవైపు ఉచిత పథ కాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకు పోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేక పోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతు భరోసాలు, ఇలా చెప్పు కుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యే లకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్య్ర రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్ర మంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంది రమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసం తృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారం భించాలను కుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణ యాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండే వారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్ర యిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభ విస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలా రిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కోనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచే స్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దు చేయాలి. లేదా క్రమబద్ధీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్య పోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనికీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.

# ఆదర్శ ఐ.ఎ.ఎస్ ఎస్.ఆర్. శంకరన్



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసి వారిలో సుస్థిరమైన స్థానాన్ని పదిలపరచుకున్న ఐ.ఎ.ఎస్ అధికారి ఎస్.ఆర్.శంకరన్. అవినీతి, అన్యాయాలకు మరియు పేదరికానికి వ్యతిరేకంగా ఆయన అవిశ్రాంతంగా కృషిచేశారు. పేదలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. అంతిమంగా ఆయన 'ఆదర్శవంతమైన ఐ.ఎ.ఎస్ అధికారి'గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. ఎస్.ఆర్. శంకరన్ 1934 లో అక్టోబర్ 22 నాడు తమిళనాడులోని తంజా వూరులో జన్మించారు. మధురైలోని అమెరికన్ కళాశాల నుండి వాణిజ్య శాస్త్రంలో ఆయన పట్టభద్రులు కావడమే కాకుండా ఆ తరువాత అదే కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశారు. 1956 లో ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ (ఐ.ఎ.ఎస్) లో చేరి సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారు. 'బాండెడ్ లేబర్ రద్దు చట్టం' మరియు 'భూ పంపిణీ చట్టం' వంటి విధానాలను 1970 ప్రారంభంలో వెలుగులోకి తీసుకు రావడంలో ఎస్.ఆర్.శంకరన్ విశేష కృషి చేశారు. 1976 లో బాండెడ్ లేబర్ చట్టం అంశాన్ని ఆయన తీవ్రంగా పరిగణించి ఆ బాండెడ్ లేబర్‌ను రద్దు చేయడానికి కృషి చేశారు. ఆయన రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామాలలో పర్యటించి అనేక మందిని బానిసత్వం నుండి విముక్తి పొందేలా చేశారు. బొగ్గు పరిశ్రమ జాతీయీకరణకు కూడా ఆయన తీవ్ర కృషి చేశారు. ఎస్.సి, ఎస్.టి ప్రజానీకం కోసం సమగ్ర అభివృద్ధి పథకాలు మరియు ఏజెన్సీలతో పాటు ప్రత్యేక కాంపోనెంట్ ప్లాన్‌కు ఎస్.ఆర్. శంకరన్ మార్గదర్శకత్వం వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా బాధితులకు ముఖ్యంగా దళితులకు అత్యవసరమైన బాండెడ్ లేబర్ అంశాన్ని పునః సమీక్షించడంలో కృషి చేశారు. అలాగే దళితులపై జరుగుతున్న దారుణమైన ఆకృత్యాల నిలుపుదలకు కృషి చేశారు. 1987లో తూర్పు గోదావరి జిల్లాలోని గుర్తేడు వద్ద అప్పటి పీపుల్స్ వార్ గ్రూప్ (ప్రస్తుతం మావోయిస్టు పార్టీ) కిడ్నాప్ చేసిన ఏడుగురు ఐ.ఎ.ఎస్ అధికారులలో ఎస్.ఆర్. శంకరన్ కూడా ఒకరుగా ఉన్నారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఎస్.ఆర్. శంకరన్ అనేక జిల్లాలలో పర్యటించారు. ఆయన ఆయా జిల్లాల్లో పర్యటించినప్పుడల్లా దళిత బస్తీలలో, ఆదివాసీ గ్రామాలలో బస చేశారు. 'ప్రజల్లో అవగాహన కల్పించడం తన కర్తవ్యం' అనే విధంగా ఆయన ముందుకు సాగారు. ఆయన సమర్థవంతమైన పరిపాలనలో సమగ్ర అభివృద్ధి పథకాలు మరియు ఏజెన్సీలు ఉనికిలోకి వచ్చాయి. 2004 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు నక్సల్స్ మధ్య చర్చలకు ఆయన మధ్యవర్తిత్వం వహించారు. చర్చలు విఫలం కావడంతో ఆయన కలత చెందారు. రాజ్యహింసను మరియు నక్సల్స్ హింసను కూడా ఆయన నిర్ద్వంద్వంగా ఖండించారు. ఎస్.ఆర్. శంకరన్ నిరంతరం అనేక సంఘర్షణలను ఎదుర్కొన్ననూ ఆయన ఏనాడు వెనకడుగు వేయలేదు. త్రిపుర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని స్వీకరించడానికి అగర్తల విమానాశ్రయం నుండి రిక్షాపై తన సామానులను స్వయంగా తీసుకుని రాష్ట్ర సచివాలయానికి ప్రయాణించడం ఆయన అతి సాధారణ జీవితానికి నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. ఆ రకంగా ఆయన తన జీవితమంతా అతి సామాన్యమైన నిరాడంబరమైన జీవితాన్ని గడిపారు. ఉన్నత పదవుల పట్ల మరియు సంపద పట్ల ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదు. 2005 లో తనకి ప్రకటించబడిన పద్మభూషణ్ అవార్డుని ఆయన సున్నితంగా తిరస్కరించారు. ఆయన తక్కువగా మాట్లాడేవారు మరియు ఎక్కువ పని చేసేవారు. ఎస్.ఆర్. శంకరన్ ఎల్లప్పుడూ వివక్ష మరియు అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాడు. పేదలు మరియు అణగారిన ప్రజల కోసం పనిచేశారు. వారి కష్టాలను తగ్గించడానికి కృషి చేశారు. మాన్యువల్ స్కావెంజింగ్ అనే అమానవీయ ఆచారాన్ని అంతం చేయడానికి ఆయన చేసిన ప్రయత్నాల ఫలితంగా వారి సంఖ్య 13 లక్షల నుండి 3 లక్షలకు గణనీయంగా తగ్గడం గమనార్హం. ఎస్.ఆర్. శంకరన్ తన జీతంలో ఎక్కువ భాగాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే సంస్థలకు అందజేశారు. చివరికి ఎస్.ఆర్. శంకరన్ తన పెన్షన్‌ను కూడా ఎస్సీ, ఎస్టీ, పేద విద్యార్థులకు విరాళంగా అందజేశారు. ఆయన రాజీపడని మనస్తత్వాన్ని కలిగి ఉండి పేదల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేశారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా, కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా మరియు త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మొదలైన అనేక పదవులను నిజాయితీకి నిలువుటద్దంలా నిర్వహించి పేద ప్రజా హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఎస్.ఆర్.శంకరన్ 2010 అక్టోబర్ 7న మరణించారు. ఆయన మరణించిననూ నేడు పేద ప్రజా హృదయాలలో ఎన్నటికి చెరగని ఆదర్శ ఐ.ఎ.ఎస్. అధికారిగా వేగుచుక్కగా వెలుగొందుతూనే ఉన్నారు.

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా**

**( అక్టోబర్ 7 ఎస్.ఆర్. శంకరన్ 15 వ వర్ధంతి )**

# కలలు సాకారం.. మెడికల్ కోర్సుల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ అక్టోబర్ 06**




"నేమ తక్కువగా ఉన్నా ఈ నేల సారవంతమవుతుంది" ఈ కవితాత్మక వాక్యానికి సజీవ రూపం ఆదివారం నిర్మల్‌లో కనిపించింది. యువకుల కలలు కృషి, పట్టుదలతో విజయాలుగా వికసించాయి.ప్రేరణ, పట్టుదల, విజయం అనే విలువలను గుర్తు చేస్తూ తెలంగాణ ముస్లిం ఎంప్లాయీస్ అసోసియేషన్ , నిర్మల్ జిల్లా శాఖ, ఈ విద్యా సంవత్సరంలో ఎంబీబీఎస్/ బి డి ఎస్ సీట్లు సాధించిన ముస్లిం విద్యార్థులను ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమం భాగ్యనగర్, నిర్మల్ కార్యాలయంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఇది విద్యార్థుల కృషి, విశ్వాసం, కట్టుదిట్టమైన ప్రయత్నాలకు చిహ్నంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి టీఎంఈఏ జిల్లా అధ్యక్షుడు జవాద్ హుస్సేన్ అధ్యక్షత వహించగా, జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న ముఖ్య అతిథిగా, మౌలానా అబ్దుల్ అలీం ఖాస్మీ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్రసంగించిన డిఈఓ దర్శనం భోజన్న, విద్యార్థుల పట్టుదల, త్యాగం, విజయసాధనను అభినందిస్తూ, "మీ విజయం ఆశ, ధైర్యానికి ప్రతీక" అని పేర్కొన్నారు. "ప్రతి గొప్ప ప్రయాణం ఒక చిన్న కానీ ధైర్యవంతమైన అడుగుతో మొదలవుతుంది" అని గుర్తుచేశారు. తాను ఒక రైతు కూలీ కుమారుడి నుండి జిల్లా విద్యాధికారిగా ఎదిగిన తన ప్రయాణాన్ని వివరించి, విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. నీట్ వంటి కఠినమైన పరీక్షలో విజయం సాధించిన మీరు యు పి ఎస్ సి వంటి అత్యున్నత సేవా పరీక్షల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధించగలరని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల కలలకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.గౌరవ అతిథి మౌలానా అబ్దుల్ అలీం ఖాస్మీ, ముస్లిం సమాజం యొక్క గొప్ప విద్యా వారసత్వాన్ని గుర్తు చేశారు. "ఇబ్ను సీనా వైద్య నైపుణ్యం నుండి అల్-ఖ్వారిజ్మీ గణిత మేధస్సు వరకు, మన పూర్వజులు ప్రపంచాన్ని జ్ఞాన కాంతితో ప్రకాశింపజేశారు. ఇప్పుడు ఆ కాంతిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మీది మానవతను కరుణతో సేవించండి, విజ్ఞానంలో నైపుణ్యం సాధించండి," అని ఆయన సందేశమిచ్చారు. ఆయన మాటలు విద్యార్థుల్లో ఉత్సాహం, బాధ్యతా భావం, సేవాస్ఫూర్తిని నింపాయి.అధ్యక్షుడు జవాద్ హుస్సేన్, విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందిస్తూ, "ఈ విజయం వ్యక్తిగతం మాత్రమే కాకుండా, మొత్తం సమాజానికి గర్వకారణం" అన్నారు. "మీ విజయంతో ప్రతి యువకుడికి ఆశ, నమ్మకం కలుగుతుంది ౹ కష్టపడి ప్రయత్నిస్తే ఏ కల అయినా నిజమవుతుందనే సందేశం ఇస్తుంది" అన్నారు. ఆయన విద్యాభివృద్ధి, యువత సాధికారత, సమాజంలో ప్రతిభా ప్రోత్సాహానికి టీఎంఈఏ అంకితంగా పని చేస్తుందని పునరుద్ఘాటించారు.కార్యక్రమ ప్రధాన ఆకర్షణగా 21 మంది విద్యార్థులను ౹ 18 మంది బాలికలు, 3 మంది బాలురు ౹ ఘనంగా సత్కరించారు. వీరు నిర్మల్, భైన్సా, ముధోల్ ప్రాంతాలకు చెందినవారు. విజయం సాధించిన విద్యార్థుల జాబితా : షేక్ ముదసిర్ (భైన్సా, మొహమ్మద్ కైఫ్ (భైన్సా), ఎం.ఏ. దానిష్ (భైన్సా), జావేరియా తహ్రీన్ (భైన్సా), జునైరా ఫాతిమా, సఫూరా మహీన్ (భైన్సా), ఇఫ్రా అజ్మీన్ (భైన్సా), సయ్యదా సైమా గౌహర్ (భైన్సా), జునైరా ఫాతిమా, జైద్ అహ్మద్ (నిర్మల్), ఆఫియా తస్కీన్ (భైన్సా), హాఫిజ్ మొహమ్మద్ హుజైఫా (ముధోల్), అస్మా సిద్దికా (ముధోల్), జరా మహ్వీన్ (ముధోల్), మసీరా ఖానం (నిర్మల్), మదీహా సదాఫ్ (నిర్మల్), అలీజ్ ఆఫ్షీన్ (నిర్మల్), అరీబా ఫైజ్ (నిర్మల్), సుఫియాన్ సయ్యద్ (నిర్మల్), మొహమ్మద్ షఫియుద్దీన్ సిద్దికీ (భైన్సా), మదీహా షిరీన్ (నిర్మల్) విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలు, పెన్లతో సత్కరించారు. హాజరైన వారందరూ చప్పట్లతో అభినందించారు. ఆ క్షణం గర్వం, ఆనందం, కృతజ్ఞతలతో నిండిపోయింది.కార్యక్రమాన్ని టీఎంఈఏ ప్రధాన కార్యదర్శి ఇమ్తియాజ్ అహ్మద్ సమర్థంగా నిర్వహించగా, వహీద్ ఖాన్, వీరసత్ అలీ ప్రసంగించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించినందుకు టీఎంఈఏకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సత్కార కార్యక్రమం ఐక్యత, ప్రోత్సాహం, జ్ఞానాన్ని గౌరవించే భావాలకు ప్రతీకగా నిలిచింది. విద్యకు ఒక సంస్థ చూపిన అంకితభావం తరతరాలను ప్రేరేపించ గలదని ఇది మరోసారి నిరూపించింది.ఈ కార్యక్రమానికి టీఎంఈఏ నిర్మల్ కార్యవర్గ సభ్యులు ౹ జవాద్ హుస్సేన్, ఇమ్తియాజ్ అహ్మద్, ఘౌస్నుద్దీన్, లయాక్ అలీ, ఇర్ఫాన్ షేక్, వహీద్ ఖాన్, మొయిజుద్దీన్, ఇర్ఫానుద్దీన్, మజీద్ మొహియుద్దీన్, నజీర్ ఖాన్, ఇహ్తేశాం, సయ్యద్ ఫరీదుద్దీన్, తౌఫీక్, మీర్ వీరసత్ అలీ, ఫరూక్ అలీ ఖాన్, ఇబ్రాహీంఉల్లా ఖాన్, ఖాలిద్, ఇస్రార్, ఇష్తియాక్, కెప్టెన్ సలీముద్దీన్, అజీజ్ ఖాన్, ముమ్తాజ్ ఖాన్, ముమ్తాజ్ అహ్మద్ తదితరులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, సామాజిక నాయకులు పాల్గొన్నారు. జ్ఞానాన్ని గౌరవించినచోట భవిష్యత్తు మరింత ప్రకాశిస్తుంది ౹ ఆ వెలుగు ఇప్పుడు నిర్మల్‌లో మరింత ప్రకాశిస్తోంది, యువ విద్యార్థుల విజయాలతో.

# చెల్పూర్ గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

భూపాల్ పల్లి జిల్లా ఘనపురం మండలం చెల్పూర్ గ్రంథాలయానికి ఉపాధ్యాయులు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి సుమారు 6000 రూపాయాల విలువ అయిన వివిధ రకాల పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథ పాలకులు చిట్టి రెడ్డి శైలజ రెడ్డి కి అంద చేశారు సతీష్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని స్వాతంత్రోధ్యమం లో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిది అని అన్నారు తాను గతంలో కరకపల్లి పాఠశాలలో అనేక ఏళ్లు పనిచేశానని చెల్పూరు గ్రంథాలయం మీద ఉన్నఅభిమానం తో స్వంతముగ పుస్తకాలు కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది అని అన్నారు ప్రతీ ఒక్కరు గ్రంథాలయం కి వచ్చి పుస్తకాలు చదివి ఉత్తమ పాఠకులుగా ఎదగాలని అన్నారు పుస్తక ప్రియులు సతీష్ రెడ్డి ని స్పూర్తిగా తీసుకుని మిగతా మిత్రులు గ్రంథాలయానికి తమ వంతుగా పుస్తకాలు బహుకరన చేయాలని గ్రంథాలయాన్ని కాపాడుకోవాలని మాజీ ఉప సర్పంచ్ చిట్టి రెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో రమాదేవి పాల్గొన్నారు



## నేత్రపర్వంగా శ్రీ శివ కేశవుల బ్రహ్మోత్సవాలు..

# దేవతామూర్తుల కళ్యాణోత్సవాలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఊరంతా పండుగ వాతావరణం మధ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివ కేశవుల ఆలయాల్లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ మిడిదొడ్డి శరయ్య ఆధ్వర్యంలో వేద పండితులు పుణ్యా వచనము ధ్వజారోహణము హోమము విశేష పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రఘునాథ చార్యులు యజ్ఞాచార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ వేడుకలు, శివాలయంలో వేద పండితులు హరీష్ శర్మ, పోతుకూచి పార్థసారథి నేతృత్వంలో శ్రీ గంగా సహిత ఉమామహేశ్వర స్వామి దేవతామూర్తుల కళ్యాణోత్సవ వేడుకలను మంగళ వాయిద్యాల మధ్య వేదమంత్రోచ్చారణ తో శాస్త్రోక్తంగా కనుల విందుగా నిర్వహించారు. పురస్త్రీలు ఒడి బియ్యం సమర్పించి, మంగళ హారతులతో నీరాజనం పలికారు. ఊరంతా పాడిపంటలతో విలసిల్లాలని మొక్కుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. భక్తులు విశేషంగా పాల్గొని శివకేశవుల నామస్మరణతో హోరెత్తించారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసు, ప్రతినిధులు ఆగుల్ల రాజేశం, రామచంద్రం గౌడ్, కంచం నర్సింహులు, బండారు సత్తయ్య, తాళ్ళ రాజు, దబ్బెడ రాజు, వెంకట్ రాజిరెడ్డి, దొరగొళ్ళ బాలయ్య పాల్గొన్నారు.





# అమరచింత పట్టణం లో పందులు, కుక్కలను నివారించండి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణంలో పందులు, కుక్కలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. అజయ్ మాట్లాడుతూ 4వ, వార్డులో పందుల బెడదతో తీవ్ర దుర్వసన వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. 5 వ, వార్డులో కుక్కల బెడద వలన ఇటీవల చాలామంది ప్రజలకు కుక్కల కాటు వలన హాస్పిటళ్ళ చుట్టూ తిరిగి ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని 4 వ, వార్డు లో పందులను 5 వ, వార్డులో కుక్కలను ఇక్కడి నుండి సుదూర ప్రాంతాలకు తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఎంతైనా ఉందని అన్నారు. పందులు, కుక్కల బెడదలతో దుర్వాసన రావడంతో ప్రజలు విపరీతమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఆయా వార్డుల్లో రాత్రి వేళలో ప్రజలు తిరగాలంటేనే పందుల కుక్కల బెడదతో భయపడుతున్నారని వాపోయారు. అనంతరం మున్సిల్ కమిషనర్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ మండల కార్యదర్శి ఎస్సీ, అరుణ్ కుమార్, మండలనాయకులు ఎస్. విజయ్, ఎస్ సురేష్, ఏ. నిషాంత్,అవాజ్ జిల్లా నాయకులు షేక్ పాషా తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, అక్టోబర్ 06 :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వర్ని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష జరిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఒకింత జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రెండు నెలలుగా దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ




అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలకు అప్రమత్తత అవగాహన ఉండాలి: సిపీ సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అవగాహన కలిగి ఉండి, అప్రమత్తలతో వ్యవహరించాలని సిపి సాయి చైతన్య పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో సోమవారము ఆయన సమావేశంలో తెలిపారు. జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి గత నెల రోజులలో 8 ఫిర్యాదులు అందాయని అందులో ముఖ్యంగా సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ మార్కెటింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ చలామణి మొదలగు మోసాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తులతో వ్యవ హరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల ఉచ్చులో పడ్డట్లయితే వారు 1930 ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సంప్ర దించాలని లేదా www.cyber-crime.gov.in లాగిన్ అయి రిపోర్ట్ చేయగలరని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేస్తే, జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ బృందంచే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్ను ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిజామాబాదు సి.సి.పి.యస్ యందు మార్చ్ 2025 నుండి సెప్టెంబర్ 2025 వరకు మొత్తం నమోదు అయ్యిన సైబర్ కేసుల సంఖ్య 33 , కోల్పోయిన డబ్బులు మొత్తం రూ : 4,92,54,875-00 , వాటిల్లో రికవర్ చేయబడినవి రూ: 87,29,839-00 వివద రకాలైన సైబర్ మోసాలు అనగా డిజిటల్ అరెస్ట్, బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, సైబర్ స్లేవ్వరీ మరియు తదిరకములు చేత ప్రజలు బాదితులు అయినారు. నిజామాబాదు జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు. నిజామాబాద్ లోని వినాయక్ నగర్ కి చెందిన వ్యక్తి బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ లో రూ 10,51,533-00 డబ్బులు కోల్పోతే, రూ : 7,89,979-00



సి.సి.పి.యస్ నిజామాబాదు వారు రికవర్ చేయడం జరిగిందని, ఆర్మూర్ డివీజన్ కి చెందిన ఒక వ్యక్తి బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ లో రూ : 52,50,297/- డబ్బులు కోల్పోతే, రూ :27,25,725/- సి.సి.పి.యస్ నిజామాబాదు వారు రికవర్ చేయడం జరిగిందని, నిజామాబాదు కి చెందిన మరొక వ్యక్తి ని సైబర్ నెరగాళ్లు డిజిటల్ అరెస్ట్ ని బెదిరించి అతనియెక్క రూ : 30,81,000/- (ఆర్.టి.జి.యస్ ట్రాన్సాక్షన్ ద్వారా లూటీ చేస్తే, రూ : 20,81,000/- సి.సి.పి.యస్ నిజామాబాదు వారు రికవర్ చేయడం జరిగిందని వివరించారు. సమావేశంలో నిజామాబాద్ సైబర్ క్రైమ్ బృంద సభ్యులు ఏసిపి వై.వెంకటేశ్వరరావు , ఇన్స్పెక్టర్ ముఖిత్ పాషా, ఎస్సై ఎం. ప్రవళిక, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ , కానిస్టేబుల్స్ శ్రీరామ్ సురేష్, నాగభూషణం నరేష్ ప్రవీణ్ రాఘవేంద్ర సుమలత శృతి రమ్య పాల్గొన్నారు.





# న్యాయ సహాయ క్లినిక్ ప్రారంభం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సహాయ క్లినిక్‌ను డిఅడిక్షన్/రిహాబిలిటేషన్ సెంటర్, బస్తీ ఆసుపత్రి, రాజీవ్ నగర్, సిరిసిల్లలో సోమవారం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వైద్యాధికారిణి రజిత సమన్వయంతో, పోలీస్ సూపరింటెండెంట్ మహేష్ బి గితే అనుమతితో న్యాయ సహాయ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో చింతోజు భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు, ప్రవీణ్, మానసిక వైద్య నిపుణులు, మణివర్మ, మెడికల్ ఆఫీసర్, ఈ.స్వాతి, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో జెడ్పి సీట్లు బీజేపీ క్లీన్ స్విప్

## ఎమ్మెల్సీ డా చిన్న మైల్ అంజిరెడ్డి



సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

ఉమ్మడి జిల్లాలో జిల్లా పరిషత్ సీట్లతో పాటు అత్యదికంగా పంచాయతీ జడ్పీటీసీ ఎంపీటీసీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోబోతుందని ఎమ్మెల్సీ డా చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు వచ్చే నెలలో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా బిజెపి విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు స్థానిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం రామచంద్రాపురంలో ఉమ్మడి జిల్లా బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ మేరకు అభ్యర్థుల ఎంపిక పార్టీ కార్యాచరణ అనుచరించాల్సిన వ్యూహాలపై నాయకులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఉప ఎన్నికలు వచ్చిన ఆనవాయితీగా బిజెపి విజయం సాధిస్తుందని అదే తరహాలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా బిజెపి గెలుస్తుంది అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ అభ్యర్థులు సత్తా చాటుతారని ఆశా భావం వ్యక్తం చేశారు ఆరు గ్యారెంటీల పేరిట మోసం చేసిన కాంగ్రెస్‌కు 10 యేండ్లు పాలించిన బీఆర్ ఎస్ పార్టీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెప్పేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు బిజెపిలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు పదవులు వస్తాయని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రూపులకు తావులేకుండా ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు అందరూ మోదీ బిజెపి గ్రూపుగా ముందుకు వెళ్లాలని సూచించారు కార్యకర్తలు బూత్ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు జిల్లాలో ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితలే స్థానిక ఎన్నికల్లో రిపీట్ అవుతాయాన్నారు నాకోసం కష్టపడ్డారు ఇప్పుడు మీకోసం కష్టపడతా సిద్దిపేట మెదక్ సంగారెడ్డి జడ్పీ పీఠాలపై కాషాయపు జెండా ఎగరవేస్తాం ఉమ్మడి జిల్లాలో అత్యధిక సీట్లు గెలిపించి మోదీ కి కానుక ఇస్తాం ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో నా కోసం కష్టపడి గెలిపించిన కార్యకర్తలు నాయకులకు ఇప్పుడు అండగా నిలబడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని గెలిపించేందుకు కష్టపడతా అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు

# అందరి హృదయాలలో నిలవడం అభినందనీయం



సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా పటాన్చెరులోని లయన్స్ క్లబ్ ఆఫ్ పటాన్చెరువు 320డి వ్యవస్థాపక అధ్యక్షులైన మాజీ జిల్లాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులైన లయన్ మాదిరి జయపాల్ ముదిరాజ్ జన్మదినం సోమవారం నాడు పటాన్చెర్వులోని లయన్స్ భవనంలో రోటరీ క్లబ్ 3150 మాజి అసిస్టెంటు గవర్నరైన గుండం మోహన్ రెడ్డి లయన్స్ క్లబ్ 320డి జిల్లా ఛైర్మెన్ బుక్కినేని వెంకటేశ్వర్లుతో కలసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు రొటేరియన్ గుండం మోహన్ రెడ్డి లయన్ బుక్కినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ను పటాన్చెరువు లో స్థాపించిన లయన్ యం జైపాల్ ముదిరాజ్ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపన్నులకు అందిరికి స్నేహ హస్తాన్ని అందిస్తూ ఆత్మీయతలను పంచుతూ అందరి హృదయాలలో స్థిరస్థాయిగా నిలచిపోవడం అభినందనీయ మన్నారు ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు సన్మాన గ్రహీత లయన్స్ క్లబ్ ఆఫ్ పటాన్ చెరువు 320డి వ్యవస్థాపక అధ్యక్షులైన లయన్ యం జైపాల్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకల సందర్భముగ శుభాకాంక్షలు తెలపిన ఆత్మీయులందరికి ధన్యవాదాలు తెలిపారు ఈ జన్మదిన అభినందన కార్యక్రమంలో వారితో పాటు అంబరీశ్ పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు కడెం పోలీసుల చర్యలు

## పోలీసుల కృషికి జిల్లా ఎస్పీ

## డా. జి. జానకి షర్మిల ఆభినందనలు

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 06.

కడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మాజీపేట మూలమలుపు వద్ద ఉన్న రహదారిపై చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ఇటీవల ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక వ్యక్తి ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,కడెం పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించి, గ్రామ ప్రజల సహకారంతో రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ…"రోడ్డు భద్రత అందరి బాధ్యత. ప్రజల సహకారంతో ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి. కడెం పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయం" అని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు, ప్రజలను రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు నివారించేందుకు అందరూ భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు.




# గ్రీన్ ఫీల్డ్ నాగపూర్- హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్

## అభివృద్ధికి డీపీఆర్ నమూనా: సిఎస్ వికాస్ రాజ్ కలెక్టర్లతో వీసీ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల్లో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కార్ అభివృద్ధికై డిపిఆర్ నమూనా రూపొందించే విషయమై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ సమీక్షించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల్లో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కార్ అభివృద్ధి కోసం డిపిఆర్ నమూనా సిద్ధం చేసే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి కలెక్టర్ ఎం.హరిత హాజరయ్యారు. నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు నేషనల్ హైవే అభివృద్ధి డిపిఆర్ నమూనాలో భాగంగా ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్,రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. సమావేశంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను పక్కాగా గెలిపించాలి

## : కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి, పార్టీ అభ్యర్థులను పక్కాగా గెలిపించాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట్ గంభీరవుపేట్ వీర్నపల్లి మండలాల కార్యకర్తలకు విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం అన్ని హామీలను అమలు చేసిందని దీన్ని ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి, పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాట నరసయ్య, మార్కెట్ చైర్మన్లు, ఆయా మండలాల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# సికిల్ సెల్ అనీమియా బాధిత పిల్లలకు నౌమాన్ ఫౌండేషన్ చేయూత

సమయ జ్యోతి న్యూస్ నిర్మల్

బ్యూరో అక్టోబర్ 06.



కరుణ మరియు మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా, నిర్మల్‌లోని నౌమాన్ చైల్డ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సికిల్ సెల్ అనీమియా అనే తీవ్రమైన జన్యు రక్తవ్యాధితో పోరాడుతున్న నలుగురు పిల్లలకు అండగా నిలిచింది. ఫౌండేషన్ సమయానుకూలంగా రక్త మార్పిడి (బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్) ఏర్పాటు చేసి, ఉచిత ఔషధాలను కూడా అందించింది. సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు బతికేందుకు 15 నుండి 20 రోజులకోసారి రక్త మార్పిడి అవసరం అవుతుంది. బాధితుల తల్లిదండ్రులు ఫౌండేషన్ ఛైర్మన్ మొహమ్మద్ మన్‌సూర్ను సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి, అవసరమైన సలైన్-వాష్డ్ బ్లడ్ యూనిట్స్ని నిజామాబాద్‌లో నుంచి సమకూర్చారు. రక్త మార్పిడి అనంతరం, ఆ పిల్లలు రషిత, హేమంత్, శారవ్య, రూత్విక తమ చికిత్స కొనసాగించేందుకు అవసరమైన ఉచిత ఔషధాలను పొందారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ, మొహమ్మద్ మన్‌సూర్"నిర్మల్ లేదా పరిసర జిల్లాల్లో సికిల్ సెల్ అనీమియా లేదా హీమోఫీలియా వ్యాధితో బాధపడుతున్న ఏ పిల్లలు ఉన్నా, మా ఫౌండేషన్ ఎల్లప్పుడూ పూర్తి సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటుంది," అని పేర్కొన్నారు. నౌమాన్ ఫౌండేషన్ చేసిన ఈ సేవలు, దీర్ఘకాలిక వ్యాధులతో పిల్లలను పోషిస్తున్న కుటుంబాలకు ఆర్థికంగా మరియు మానసికంగా ఎంతో ఊరట కలిగించాయి. ఇది సమాజసేవ మరియు మానవతా పరమైన కృషికి ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది.

# రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి: కలెక్టర్ ఎం. హరిత

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని కలెక్టర్ ఎం.హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా, ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలతో సమావేశమైన ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో అక్టోబర్ 06

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సాధించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర ఎక్స్ఛేంజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం రోజున హైదరాబాదులోని రవీంద్ర భారతి లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలతో సమావేశం అయ్యారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల్లో పార్టీకి బలమైన అభ్యర్థులను నిలబెట్టి ఎంపీటీసీలో జెడ్పిటిసి లను జడ్పి చైర్మన్ లను సర్పంచ్ లను గెలిపించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఈ సమావేశం లో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణ, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు, విశ్వ ప్రసాద్ రావు, ఏమ్మెల్సీ దండే విఠల్, బైంసా మార్కెట్ చైర్మన్ ఆనందు రావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, రాథోడ్ బాపురావు, సోయం బాపురావు, ఆత్రం సక్కు, అదిలాబాద్, బోథ్, ఇన్చార్జిలు కందే శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అజ్మీరా శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ తొలి విజయం

## -42శాతం రిజర్వేషన్లను ఎవరూ ఆపలేరు-బిజెపి, బిఆర్ఎస్‌లను ప్రజలు నమ్మడం లేదు

## -జనగామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి

**జనగామ,అక్టోబర్6 (సమయజ్యోతి):**

బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేయడాన్ని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి స్వాగతించారు. ఇది స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కార్ సాధించిన తొలి విజయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలు అయిన పిటీషన్లను సుప్రీం కోర్టు డిస్మిస్ చేసింది. సోమవారం విచారణలో భాగంగా పిటిషన్ ను కొట్టివేసింది న్యాయస్థానం. ఈ కేసు హైకోర్టులో విచారణ జరుగుతుందని.. అక్కడే తేల్చు కోవాలని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు ఆయన స్పందించారు. కోటాపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రతాపరెడ్డి అన్నారు. 42శాతం బిసి కోటాపై ప్రభుత్వ కట్టుబడి ఉన్నదని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు తీసుకొచ్చి జీవో కూడా ఇచ్చిందని అన్నారు. బీసీ కోటాపై అన్ని ఆలోచించే ప్రభుత్వం సజావుగా నిర్ణయం తీసుకుందని అన్నారు. అయితే కొందరు కావాలనే కోర్టులకు వెళుతున్నారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల భాగస్వామ్యం తోనే బీసీ కోటా సాధ్యమని సిఎం రేవంత్ ఎప్పుడో అన్నారని గుర్తు చేశారు. కోటాపై వ్యతిరేక పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తు న్నామని అన్నారు. బీసీలకు 42 శాతం కోటా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. సుప్రీం కోర్ట్ తీర్పు శుభ పరిణామని.. 42 శాతం బిసి రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టు లో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు ఇచ్చే విశయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తుందని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు బిసి రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని..బిసిలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అతిపెద్ద విజయం సాధించబోతోందని అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మడం లేదన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

## నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ

**హైదరాబాద్,అక్టోబర్6 (సమయజ్యోతి):**

భాజపా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు టికెట్ ఇవ్వని పక్షంలో జూటూరు కీర్తి రెడ్డికి టికెట్ దక్కే అవకాశముందని సమాచారం. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న లంకల దీపక్ రెడ్డి, జూటూరు కీర్తిరెడ్డిలో ఒకరు జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓవైసీపై పోటీ చేసి ఓడిపోయిన మాధవి కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇకపోతే అభ్యర్థి ఎంపికతో పాటు, గెలిపించుకోవడం బిజెపికి ముఖ్యంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాంచంద్రరావుకు సవాల్‌గా మారనుంది. త్రీమెన్ కమిటీ తీసుకునే నిర్ణయం ఆధారంగా ఎంపిక జరుగనుంది.

# మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసు

## ట్రాప్‌హౌజ్ పార్టీపై పోలీసుల ముమ్మర దర్యాప్తు

**వికారాబాద్,అక్టోబర్6 (సమయజ్యోతి):**

మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ట్రాప్ హౌస్ పార్టీలో ఆర్గనైజర్లు, డీజే ప్లేయర్లు సహా 65 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సమాచారంతో 59 మంది యువతి, యువకులు పార్టీకి వచ్చారు. 22 మంది మైనర్లు ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు పార్టీ నిర్వహించినట్లుగా గుర్తించారు. ఇషాన్ ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్‌హౌస్ పేరిట పేజీ క్రియేట్ చేశాడు. అక్టోబర్ 4న చెర్రీవోక్స్ ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించాడు. ఒక్కరికైతే రూ.1,600, జంటగా వస్తే రూ.2,800గా ధర నిర్ణయించాడు. ఇన్‌స్టాలో ఇది చూసిన మైనర్లు పార్టీకి సిద్ధమయ్యారు. మత్తులో జోగుతున్న సమయంలో రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. పార్టీలో పాల్గొన్న వారికి నిర్వహించిన డ్రగ్ పరీక్షలో ఇద్దరు మైనర్లు గంజాయి తీసుకున్నట్టు నిర్ధరణ అయింది. ఆరుగురు నిర్వాహకులను, 6 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మొయినాబాద్ ఠాణాలో అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పెట్రోల్ బంకు వద్ద కారులో మంటలు

## అప్రమత్తం అయి మంటలు ఆర్పిన సిబ్బంది

**హైదరాబాద్,అక్టోబర్6 (సమయజ్యోతి):**

హైదరాబాద్ పంజాగుట్టలో పెద్ద ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంకులో కారులు సడెన్ గా మంటలు చెలరేగటంతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే అలర్ట్ అయిన సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సోమవారం పెట్రోల్ కొట్టించడానికి వచ్చిన కార్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పెట్రోల్ పంపు సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పేశారు. దీంతో పెట్రోల్ బంకుకు ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. పెట్రోల్ బంక్ లో ఉన్న కార్ లో మంటలు రావడంతో సిబ్బంది, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. మంటలను చూసి వాహనదారులు దూరంగా పరిగెత్తారు. మంటలను ఆర్పిన వెంటనే కార్ ను పెట్రోల్ బంక్ నుండి బయటికి తీసుకెళ్లారు. పంజాగుట్ట లోని ఎర్రమంజిల్ లో ఉన్న పెట్రోల్ బంకులో ఈ ప్రమాదం జరిగింది.

# హైదరాబాద్‌లో ఎండావాన పరిస్థితి

## పలు చోట్ల ఉదయం వర్షం

**హైదరాబాద్,అక్టోబర్6 (సమయజ్యోతి):**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వింత పరిస్థితి నెలకొంది. ఒకే సారి ఎండ, వాన జనాల్ని ఆశ్చర్యపరిచాయి. ఓ ప్రాంతంలో ఎండ, మరో ప్రాంతంలో వర్షం కురిసింది. ఉదయం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సాధారణంగా వాన పడుతున్నపుడు ఎండ ఉండదు. ఒక వేళ ఎండ కొట్టినా కొన్ని నిమిషాల్లోనే మబ్బులు కమ్మేస్తాయి. కానీ, సోమవారం ముందెన్నడూ లేని విధంగా ఓ వైపు వాన పడుతుంటే మరో వైపు ఎండకాసింది. అది కూడా గంటకు పైగా ఈ వింత పరిస్థితి చోటు చేసుకుంది. దీంతో జనం ఆశ్చర్యపోయారు. ఆ దృశ్యాన్ని యువత తమ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. మరోమారు గ్రేటర్ హైదరాబాద్ వర్షంతో తడిసి ముద్దయింది. ఫిలింనగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మణికొండ, దిల్‌సుఖ్ నగర్, యూసఫ్ గూడ, అబిడ్స్, ఖైరతాబాద్, బోరబండ తదితర ప్రాంతాలలో వర్షం పడుతోంది. మరోవైపు.. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. రుద్రవెల్లి వద్ద లో లెవెల్ బ్రిడ్జిపై నుంచి మూసీ వరద ప్రవహిస్తోంది. మూసీ వరద ప్రవాహంతో భూదాన్ పోచంపల్లి – బీబీనగర్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి.

# మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం

## -మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం-శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం

## -హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి





**హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత నిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లి స్తున్నాం అని మండిపడ్డారు. నిత్యం మా ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని, రేయిం బవళ్లు పనులు వేగంగా జరుగు తున్నా యని కోమటిరెడ్డి చెప్ప కొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లా డారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పోరేట్ స్థాయి హంగులతో ఎర్ర మంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మిం చాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయ నున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్టాల్లో( కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది.




విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తనిస్తోంది. ప్రపం చం తో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజక వర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మి స్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠ శాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శు భాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శు భాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

# నటుడు విజయ్ కారుకు ప్రమాదం

## జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఘటన

**జోగులాంబ గద్వాల,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి దగ్గర ముందు వెళ్తోన్న బొలెరో వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో విజయ్ కారు ఢీ కొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయ్ పుట్టపర్తి వెళ్లి తిరిగి హైదరాబాద్ తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విజయ్ ఆదివారం పుట్టపర్తిని దర్శించుకున్నారు. తిరిగి హైదరాబాద్ వచ్చేటపుడు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లు దగ్గరకు రాగానే విజయ్ కారు ప్రమాదానికి గురైంది. విజయ్ దేవర కొండ డ్రైవర్ అందే శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన తర్వాత మరో కారులో విజయ్ దేవరకొండ హైదరాబాద్ కు వెళ్లారు. విజయ్ ,రష్మిక నిశ్చితార్థం వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శన సమయంలో విజయ్ చేతికి ఉన్న రింగ్ వైరల్ అవుతోంది. విజయ్,రష్మిక ఎంగేజ్ మెంట్ రింగ్ అని అందరు చర్చించుకుంటున్నారు. విజయ్ తన నిశ్చితార్థం తర్వాత తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో కనిపించడం, అదీ తన కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లడం... ఈ రెండు సంఘటనలూ అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆయన కుడిచేతి ఉంగరం వేలికి మెరుస్తున్న రింగ్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ రింగ్ బంధమే విజయ్-రష్మిక నిశ్చితార్థానికి బలమైన ఆధారాన్ని ఇస్తోందని నెటిజన్లు గట్టిగా నమ్ముతున్నారు

# ఎన్నిక లోపే అభివృద్ధి పనులు పూర్తి

## షేక్‌పేటలో సిసి రోడ్డు పనులకు మంత్రి వివేక్ శంకుస్థాపన

**హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

ఎన్నికలతో సంబంధం లేకుండా నెల రోజుల్లోనే జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. జూబ్లీహిల్స్ లోని షేక్ పేట తేజా కాలనీలో సీసీ రోడ్డు, డ్రైయిన్స్ పనులకు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి . ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభించడంతో మంత్రితో కేక్ కట్ చేయించారు స్థానికులు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. నెల రోజుల ముందు సీసీ రోడ్డులు లేవని స్థానికులు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు సాంక్షన్ చేయించా. ఇక్కడ ప్రజల కోసం రూ. 40 లక్షలతో మొదలు పెట్టాం. ఎన్నికలతో సంబంధం లేకుండా నెలలో పనులు పూర్తి చేస్తాం. గతంలో బీఆర్ఎస్ ఓట్లు వేసుకొని గాలికి వదిలేసింది. 10 ఏళ్ళలో బీఆర్ఎస్ ఎలాంటి పనులు చేయలేదు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల నుంచి మంచి ఫీడ్ బ్యాక్ ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నారు. ప్రజలు అందరు పనులు చేయిస్తున్నామని సంతోషంగా ఉన్నారు. ఇంకా మూడేళ్లు మేమే అధికారంలో ఉంటాం. ముందు ఉండి అన్ని అభివృద్ధి పనులు చేయిస్తాం అని అన్నారు. మరో వైపు జూబ్లీహిల్స్ బైపోల్ కు షెడ్యూల్ ప్రకటించింది ఈసీ. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. 14న కౌంటింగ్ జరగనుంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీపడుతుండగా.. కాంగ్రెస్,బీజేపీ ఇంకా అభ్యర్థులను ్ఫైనల్ చేయలేదు.

# వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

## హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు

## ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ

**హైదరాబాద్,అక్టోబర్6 (సమయజ్యోతి):**

దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించి పోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్ లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. చింతల కుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచి పోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.దసరా పండుగ సెలవులు ముగియ డంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుం టున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు



ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కీలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

## ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం

**న్యూఢిల్లీ,అక్టోబర్6 (సమయజ్యోతి):**

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించా రన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై



సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కమిటీ ద్వారా సమీక్షించి క్యాబినెట్ అనుమతి తీసుకొని దాన్ని అసెంబ్లీలో పెట్టి అన్ని రాజకీయాల పార్టీల ఏకగ్రీవ నిర్ణయంతో చట్టాన్ని గవర్నర్‌కు పంపించామని తెలిపారు. గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. అయితే దీనిపై కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళు న్నారని మండిపడ్డారు. రాష్ట హైకోర్టులో వాదనలు జరిగాయని.. ఎన్నికల నోటిఫికేషన్‌కు వెళ్లొచ్చని చెప్పారని మంత్రి వెల్లడించారు. హైకోర్టులో ఈకేసుపై 8వ తేదీ విచారణ జరగాల్సి ఉందని.. ఈ లోపే వారు సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. న్యాయబద్ధంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీ వచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంలో కేసు ఉన్నందున ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని పిటిషన్ దాఖలైంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ముందు కేసు విచారణకు రాగా పిటిషన్‌ను ధర్మాసనం విచారించేందుకు తిరస్కరించింది. దీంతో మంత్రులు సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,అక్టోబర్6 (సమయజ్యోతి):**

అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రశేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుంబంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్టు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్టు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.

సుప్రీంతీర్పు శుభపరిణామం

# 42శాతం రిజర్వేషన్లకు ఢోకా లేదు

## పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,అక్టోబర్6 (సమయజ్యోతి):**

బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపును అడ్డుకునే ఉత్సాహాన్ని బీసీలు గమనిస్తున్నారని మహేష్ పేర్కొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడి కార్డులు పంపిణీ

## ఇసికి ఫిర్యాదు చేసిన ఎంపి రఘునందన్

**హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘు నందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయ డంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా రఘునందన్ మీడి యాతో మాట్లాడారు. జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచిపెట్టే దుకాణం పెట్టు కున్నారని ఆరోపించారు.



ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, ఉఊఓఅ కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, ఉఊఓఅ కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. చేస్తామంటే గగ్గోలు పెడుతున్న మేధావులు ఇలాంటి వాటి మీదా స్పందించాలని తెలిపారు. చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారని, ఇది ఐడీ కార్డుల చోరీనా..? అని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ ఐడీ కార్డులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడీ కార్డుల పంపిణీపై వెంటనే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

## -జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తాం-పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

# జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నం

మొదటిపేజీ తరువాయి

ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యు న్నత అధికారిపై దాడి చేసి బెదిరిం చడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్య మంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయ పడబోనని ధైర్యంగా ప్రక టించిన ధైర్య వంతుడైన ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీ భావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు..సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.

# తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధరలు

## -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420

## -కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలకు చేరిక

**న్యూఢిల్లీ,అక్టోబర్6 (సమయజ్యోతి):**



బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లే కుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయ విక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపు తున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

## -అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్-జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

# కార్యరూపం దాల్చేలా పోలవరం పనుల నిర్వహణ

## -రూ. 900 కోట్లతో నిర్వాసితులకు పునరావాసం -వచ్చే మే నెల చివరి వరకు 28,946 మందికి లబ్ధి

## -కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో మంత్రి నిమ్మల చర్చలు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 6(సమయజ్యోతి):**



పడకేసిన పోలవరం పనులను కార్యరూపం దాల్చేలా పనిచేస్తున్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుఅన్నారు. 2026 మే నెల చివరి వరకు 28,946 మందికి రూ. 900 కోట్లతో పునరావాసం కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 2027 మార్చి వరకు పోలవరం నిర్వాసితులను పునరావాసం పూర్తి చేస్తామని తెలిపారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ డిజైన్స్ అనుమతులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. పోలవరం పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కేంద్రం పోలవరం నిర్మాణానికి ఇచ్చే ప్రతి రూపాయిను సద్వినియోగం చేస్తున్నామని తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి ప్రధాని చేతుల మీదుగా పోలవరాన్ని జాతికి అంకితం చేసేందుకు ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను ఆహ్వానించినట్లు చెప్పారు. బీహార్ ఎన్నికల తర్వాత ఆయన వస్తానని చెప్పారన్నారు. 7.2లక్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించే ప్రాజెక్టు పోలవరం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 25.03 లక్షల ఎకరాలకు స్థిరీకరణ అందించే ప్రాజెక్టు పోలవరం అన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ అందించే ప్రాజెక్టు పోలవరంను గత ప్రభుత్వం హయాంలో అనిశ్చితిలోకి నెట్టివేసింది. కూటమి ప్రభుత్వం లో పోలవరానికి అమితమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఏపి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ వల్ల పనులు తిరిగి వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఏపి సీఎం నిర్దేశిరచిన 2027 లక్ష్యానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో కూడా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. చిత్తశుద్ధి తో పనులు పూర్తి చేస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం 2019లో కూడా కొనసాగినట్లయితే ఇప్పటికే పోలవరం పనులు పూర్తయ్యేయి. గత ప్రభుత్వ హయాంలో 17 నెలల పాటు పోలవరం పనులు జరగలేదు. డయాఫ్రం వాల్ దెబ్బ తినడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణం. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేశారు. కేంద్రం హెచ్చరికలను పట్టించుకోకుండా జగన్ సర్కార్ పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో అడ్డుకుంది. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు గుర్తించాలి. 900 కోట్ల వ్యయంతో డయాఫ్రం వాల్ నిర్మాణం కొత్తగా చేపట్టాల్సిరావడానికి కారణం జగన్ సర్కార్ నిర్వాకం! గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని మంత్రి వ్యాఖ్యానించారు.

# బద్రీనాథ్‌ను దర్శించుకున్న రజనీకాంత్

**న్యూఢిల్లీ,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

హిమాలయాల పర్యటనలో ఉన్న ప్రముఖ నటుడు రజనీకాంత్ సోమవారం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించారు. ఆయన దేవాలయానికి వెళ్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం రిషికేష్‌ను సందర్శించిన తలైవా రోడ్డు పక్కన సాదాసీదాగా ఆహారం తింటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. సింప్లిసిటీకి మారుపేరు అంటూ అభిమానులు, నెటిజన్లు కొనియాడారు. రజనీకాంత్‌కు ఆధ్యాత్మిక చింతన ఎక్కువనే సంగతి తెలిసిందే. ఏటా ఆయన హిమాలయాలకు వెళుతుంటారు. ఇటీవల 'కూలీ'తో ప్రేక్షకులను పలకరించిన రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్ 2' లో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకుడు. 'జైలర్'లో కనిపించి మెప్పించిన ప్రముఖ నటులు మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, జాకీ ష్రాఫ్ సీక్వెల్‌లోనూ నటిస్తుండగా.. ఈసారి వారితోపాటు బాలకృష్ణ కూడా కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది.

# రాయదుర్గంలో ఎకరా 177కోట్లు

## వేలంలో అత్యధిక ధరకు అమ్మకం

**హైదరాబాద్,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.

# వాగులు చిక్కుకున్న ఫక్రియ ప్రాణాలతో బయటపడ్డాడు

**పిట్లం (సమయజ్యోతి రిపోర్టర్) అక్టోబర్ 6**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని తిమ్మనగర్ గ్రామ శివారులో కాకి వాగు పొంగి పొర్ల దాంతో వరద ప్రవాహానికి ఫక్రియ అనే వ్యక్తి చిక్కుకున్నాడు స్థానికులు గుర్తించి వెంటనే అధికారులకు సమాచారం అందించారు స్పందించిన సహాయక బృందం తక్షణమే రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు వరద ఉధృతికి నుంచి ఆ రైతును సురక్షితంగా రక్షించి ఒడ్డుకు చేర్చారు ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు



# గ్రంథాలయ భవనానికి మరమ్మతులకు మోక్షం ఎప్పుడు

**పిట్లం (సమయజ్యోతి రిపోర్టర్) అక్టోబర్ 6**

పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గ్రంథాలయ కార్యాలయ భవనం దయనీయ తిలో ఉంది పాత భవనం కావడంతో గ్రంథాలయం గదులు పెచ్చులు ఊడుతున్నాయి పైకప్పు శిథిలమై అత్యంత ప్రమాదకరంగా మారింది ఈ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడం తో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వేస్తున్నారు ఈ గ్రంథాలయానికి ప్రతిరోజు విద్యార్థులు ప్రజలు వస్తూ ఉంటారు గ్రంథాలయ బోనానికి పరమతులు చేపట్టాలని పాఠకులు కోరుతున్నారు



# వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ను మర్యాద పూర్వకంగా కలిసిన

## "టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్" "టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ బృందం"

**వరంగల్( సమయజ్యోతి) అక్టోబర్ 06**

వరంగల్ జిల్లా : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ బృందం.. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి కలెక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ తరపున జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు,ఈర్ల సురేందర్,జోగుల కుమారస్వామి,జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్,జిల్లా ఉప అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,కొమ్ము రాజు,సంయుక్త కార్యదర్శి గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి,నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కుంటమల్ల అరవింద్,దోనాల రమేష్, తోకల శ్రీనివాస్ రెడ్డి,రౌతు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముంబై పర్యటనలో మంత్రి లోకేశ్

**-టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో భేటీ -టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ ఆహ్వానం**

**-మరిన్ని పెట్టుబడులు పెట్టాలని వినతి**

**ముంబయి,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్శించే లక్ష్యంతో ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్యటించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు.శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి



యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్‌ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్‌టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. అలాగే, గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్టిమెంట్స్ అధిపతి సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఏపీ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

**-వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం -ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**

**-చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్**

**బెంగళూరు,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాల గౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాల గౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకు న్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగ పడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాల గౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ



ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాల గౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి -సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశం సించారు. సినిమాల్లోనే కాకుండా నిజ జీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొని యాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

# నేను దేవుడునని చెప్పినా అమ్మ నమ్మలేదు

**-అందుకే అమ్మను దేవుడి వద్దకు పంపించా-ప్రొద్దుటూరు హత్యపై పోలీసుల విచారణలో వెల్లడి**

**-పోస్ట్‌మార్టమ్ అనంతరం తల్లి అంత్యక్రియలు పూర్తి**

**కడప,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

మానసిక స్థితి సరిగా లేని కొడుకు చేతిలో కన్నతల్లిని దారుణ హత్య చేసిన ఘటన ప్రొద్దుటూరులో కలకలం రేపింది. ప్రొద్దుటూరు శ్రీరామ్‌నగర్ కు చెందిన లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి దంపతులకు యశ్వంత్ కుమార్ రెడ్డి ఒక్కడే కుమారుడు. ఒక్కడే కుమారుడు కావడంతో చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచుకున్న దంపతులు యశ్వంత్ కుమార్ ను బీటెక్ వరకు చదివించారు. బీటెక్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంతవరకు యశ్వంత్ కుమార్ కు ఉద్యోగం రాలేదు. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా నాలుగు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోనే ఒక్కడే రూమ్‌లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు యశ్వంత్ కుమార్. యశ్వంత్ కుమార్ నెల ఖర్చులకు తల్లిదండ్రులు డబ్బు పంపించేవారు. అయితే, ఇటీవల యశ్వంత్ కుమార్ మానసిక స్థితిలో మార్పు గమనించిన తల్లిదండ్రులు యశ్వంత్ కుమార్ ను పలుమార్లు ఇంటికి రమ్మని పిలిచినా రాలేదు. కేవలం డబ్బులు పంపించమని మాత్రమే యశ్వంత్ కుమార్ తల్లిదండ్రులకు ఫోన్ చేసేవాడని పోలీస్ విచారణలో చెప్పినట్లు సమాచారం..తాజాగా ఆదివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఇంటికి చేరుకున్న యశ్వంత్ వచ్చిన వెంటనే తాను అడిగిన డబ్బు ఎందుకు పంపించలేదని, తాను ఒక దేవుడునని తాను అడిగినప్పుడు డబ్బు పంపించాలంటూ తల్లితో గొడవపడినట్లు సమాచారం. ఇంట్లోనే పక్క గదిలో స్నానం చేస్తున్న తండ్రి భాస్కర్ ఎందుకు గొడవ పడుతున్నావు అంటూ పక్క గదిలో నుండి బయటకు వస్తున్న క్రమంలో తండ్రిని లోపలికి నెట్టి బయట గడియ పెట్టేశాడు.. ఆ తర్వాత తల్లి లక్ష్మీదేవిని కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని వంట రూమ్ నుంచి ఈడ్చుకుంటూ బయట వరండాలో పడేసి తన గదిలోకి వెళ్లి యశ్వంత్ తలుపులు వేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఇంటి వద్దకు వచ్చి తలుపులు పగలగొట్టి యశ్వంత్‌ను అదుపులోకి తీస్తున్నారు.అయితే, తాను ఒక దేవుడిని.. ఈ విషయం తన తల్లికి చెప్తే నమ్మడం లేదని, అందుకే దేవుడు వద్దకే పంపించాను అంటూ యశ్వంత్ కుమార్ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. యశ్వంత్ మానసిక స్థితిపై పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్‌లో యశ్వంత్ పెరిగిన పరిస్థితులు.. గతంలో ఇతని మానసిక స్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. లక్ష్మీదేవి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పజెప్పడంతో సోమవారం ఉదయం లక్ష్మీదేవి మృతదేహానికి బంధువులు అంత్యక్రియలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హంతకుడైన కొడుకును తలకొరువి పెట్టడానికి పంపించాలంటూ పోలీసులను తండ్రి భాస్కర్ కోరారు.

# కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

**కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి**

**ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి**

**పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్**



**విజయవాడ,అక్టోబర్6 (సమయజ్యోతి):**

కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

**మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు**

**పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన**

**కడప,అక్టోబర్6 (సమయజ్యోతి):**

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గత వారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం ,జడ్జీగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# కంచరపాలెంలో దొంగల బీభత్సం

**బంగారం,నగదు దోచుకున్న దొంగలు**

**విశాఖపట్నం,అక్టోబర్6 (సమయజ్యోతి):**

విశాఖపట్నంలో భారీ చోరీ జరిగింది. నగరంలోని రెడ్డి కంచరపాలెంలో దొంగలు బీభత్సం సృష్టించారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఇంట్లోకి దుండగులు చొరబడి 12 తులాల బంగారం, రూ.3లక్షల నగదు, కారుతో పరారయ్యారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న వృద్ధురాలు, ఆమె మనవడి కాళ్లు, చేతులు కట్టేసి దోపిడీకి పాల్పడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దొంగలు తీసుకెళ్లిన కారును మారికవలస వద్ద గుర్తించారు. దుండగల ఆచూకీ కోసం చోరీ జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# సంతపేట మార్కెట్‌ను సందర్శించిన మంత్రి నారాయణ

**నెల్లూరు,అక్టోబర్ 6(సమయజ్యోతి):**

నెల్లూరులోని సంతపేట మార్కెట్‌ను మంత్రి నారాయణ పరిశీలించారు. వ్యాపారులను పరామర్శించి వారికి భరోసా ఇచ్చారు. అగ్నిప్రమాదం గురించి తనకు తెలియగానే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశానన్నారు. ప్రమాదానికి గురైన దుకాణాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. బాధితులకు పరిహారం కూడా త్వరలోనే అందజేస్తామని వెల్లడించారు. మార్కెట్‌లో వ్యాపారులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

----

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

## వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!



భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు  జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు.

"అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది.గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు,అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజజX% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది.ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది, అయితే సెలెక్టర్ల సందేశం స్పష్టంగా ఉంది, సీనియారిటీ కాదు, పనితీరు మాత్రమే జట్టులో చేరేందుకు పాస్‌పోర్ట్ అవుతుంది.కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించి కఠినమైన ఎంపిక విధానాన్ని అవలంబించడం ద్వారా, భారత క్రికెట్ భవిష్యత్తు యువ, ఫిట్‌గా ఉండే ఆటగాళ్ల చేతుల్లో ఉంటుందని బోర్డు సందేశం ఇవ్వాలనుకుంటోంది. ఈ నిర్ణయం అభిమానులకు ఆశ్చర్యం కలిగించవచ్చు, కానీ ఇది భారత జట్టులో పోటీని, పారదర్శకతను పెంచుతుంది.మరోవైపు చాలా రోజుల తర్వాత వన్డే ఆడబోతున్న విరాట్, రోహిత్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. భారత్ %జం% ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తుంది. ఇప్పుడు వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రాకతో ఈ పోటీపై మరింత ఆసక్తి ఏర్పడింది. అక్టోబర్ 25, 2025న ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మూడో వన్డే కోసం టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. గంటల వ్యవధిలోనే టికెట్లు అమ్ముడైపోయాయి. అక్టోబర్ 29, 2025న చారిత్రాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న తొలి ఇండియా %జం% ఆస్ట్రేలియా %20X% టిక్కెట్లకు కూడా భారీ డిమాండ్ ఉంది.

# టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్




కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు.భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%హవీఋ%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గనమార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది.

# టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు!

## బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం!



**సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ పై టీమిండియా కన్ను**

వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన భారత్.. ఆఖరి పోరుకు సిద్దమైంది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఏకపక్షంగా సాగిన తొలి టెస్ట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్.. ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు వెస్టిండీస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు వెస్టిండీస్ బౌలర్లను భారత బ్యాటర్లు చితక్కొట్టారు. ఆఖరి టెస్ట్‌లోనూ ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలోని వన్డే సిరీస్‌కు ఎంపికైన ప్రసిధ్ కృష్ణకు గేమ్ టైమ్ ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వాలనుకుంటే బుమ్రా జట్టులో కొనసాగుతాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు సాధించలేకపోయాడు.మరోవైపు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ క్రికెట్ స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉండనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనుంది. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో అక్షర్ పటేల్ బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలి టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. అయితే అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి టెస్ట్‌లో విఫలమైన సాయి సుదర్శన్‌ను తప్పించి దేవదత్ పడిక్కల్‌కు అవకాశం కల్పించే ఛాన్స్ ఉంది. అయితే ఒకే ఇన్నింగ్స్ వైఫల్యానికి సాయి సుదర్శన్‌ను పక్కనపెడుతారా? అంటే అవుననే కచ్చితంగా చెప్పలేం. మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు.వెస్టిండీస్‌తో

**రెండో టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా):**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్

# 221 పరుగులతో వైభవ్ సూర్యవంశీ శివతాండవం



వైభవ్ సూర్యవంశీ అండర్-19 క్రికెట్ కెరీర్ జోరుమీదుంది. అతను గత సంవత్సరం భారత అండర్-19 జట్టుతో అరంగేట్రం చేశాడు. కానీ, ఇప్పటివరకు ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుతో అతను ఆడిన క్రికెట్ చూస్తే.. అతను సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి ఆటగాళ్ల మాదిరిగానే కంగారూలతో ఆడటం ఆనందిస్తున్నాడని సూచిస్తుంది. ప్రత్యేకంగా రెడ్-బాల్ క్రికెట్ గురించి మాట్లాడితే, అంటే, మల్టీ-డే మ్యాచ్‌ల్లో చెలరేగిపోతున్నాడు. భారత అండర్-19 జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. అక్కడ అక్టోబర్ 7 నుంచి ప్రారంభమయ్యే రెండవ మల్టీ-డే మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో ఇది చివరి మ్యాచ్ కూడా అవుతుంది.వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై తన ఎక్కువ పరుగులు ఎలా సాధించాడో మీకు అర్థమవుతుంది. అంతే కాదు, అతని అత్యధిక సెంచరీలు, అత్యధిక సిక్సర్లు, బహుళ-రోజుల మ్యాచ్‌లలో ఉత్తమ సగటు కూడా ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపైనే ఉన్నాయి.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 కెరీర్‌లో ఐదు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో మూడు ఆస్ట్రేలియా అండర్-19తో, రెండు ఇంగ్లాండ్‌తో జరిగాయి. ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన మ్యాచ్‌లలో, అతను 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌పై అతని సగటు 22.50 మాత్రమే.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 మల్టీ-డే మ్యాచ్ కెరీర్‌లో మొత్తం 15 సిక్సర్లు కొట్టాడు. వాటిలో 12 ఆస్ట్రేలియాపైనే వచ్చాయి. అంటే, అతను ఇంగ్లాండ్‌పై కేవలం మూడు సిక్సర్లు మాత్రమే కొట్టాడు. ఈ 12 సిక్సర్లతో పాటు, వైభవ్ ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో 23 ఫోర్లు కూడా కొట్టాడు.వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు మల్టీ-డే మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. రెండూ ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగినవే. అతను ఆ సెంచరీలలో ఒకదాన్ని భారత గడ్డపై తన తొలి ఇన్నింగ్స్‌లోనే సాధించగా, రెండవది ప్రస్తుత ఆస్ట్రేలియా పర్యటనలో వచ్చింది.వైభవ్ సూర్యవంశీ రికార్డును చూస్తుంటే, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ లాగానే అతను ఆస్ట్రేలియాను ప్రేమిస్తున్నట్లు అనిపిస్తుంది . టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియాపై సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీలు సాధించాడు. వీవీఎస్ లక్ష్మణ్ గురించి మాట్లాడితే, అండర్-19 స్థాయిలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లలో 110.50 సగటుతో 441 ??పరుగులు చేశాడు. ఇప్పుడు, వైభవ్ సూర్యవంశీని చూస్తే, అతను కూడా ఈ ఇద్దరు దిగ్గజ బ్యాట్స్‌మెన్ అడుగుజాడల్లో నడుస్తున్నట్లు అనిపిస్తుంది. ప్రస్తుతం కారవాన్ అండర్-19 క్రికెట్‌కే పరిమితం అయినప్పటికీ, భవిష్యత్తులో టీమిండియా కోసం వైభవ్ సూర్యవంశీ కూడా అదే చేస్తున్నట్లు కనిపించవచ్చు.

# భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌లో వింతైన సంఘటనలు




2025 మహిళల ప్రపంచ కప్‌లో ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. సాధారణంగా ఇండో-పాక్ మ్యాచ్ అంటేనే కాంట్రవర్సీలు ఉంటాయి. తాజాగా మహిళల మ్యాచ్‌లోనూ ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఈసారి భారత్- పాక్ మ్యాచ్?లో ఒకటి,రెండు కాదు నాలుగు వింత సంఘటనలు జరిగాయి.2025 ఆసియా కప్‌లో పాక్? ఆటగాళ్లతో భారత పురుషుల జట్టు కరచాలనం చేయలేదు. అదే విధానాన్ని భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఫాలో అయ్యింది. టాస్ సమయంలో పాక్? కెప్టెన్ ఫాతిమా సనాతో కరచాలనం చేయలేదు. కనీసం ఒకరినొకరు చూసుకోలేదు.టాస్ సమయంలో ఇంకో అనూహ్యమైన సంఘటన జరిగింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కాయిన్‌ను గాల్లోకి విసిరినప్పుడు, పాక్? కెప్టెన్ ఫాతిమా టెయిల్స్ అని కాల్ ఇచ్చింది. అయితే, మ్యాచ్ రిఫరీ షాండ్రే ఫ్రిట్జ్ మాత్రం ఆమె హెడ్స్ అన్నట్లుగా చెప్పింది. టాస్ కూడా అనుకూలంగా రావడంతో ఫాతిమా అక్కడ జరిగిన పొరపాటును చెప్పే ప్రయత్నం చేయలేదు.ఈ మ్యాచ్‌లో మైదానం పురుగులతో నిండిపోయింది. దీని వల్ల ఆటకు అంతరాయం ఏర్పడింది. దాదాపు పావుగంట మ్యాచ్? ఆగిపోయింది. సిబ్బంది వచ్చి పిచికారి కొట్టి పురుగులను వెళ్లగొట్టారు. ఆ తర్వాత మ్యాచ్ ప్రారంభం అయ్యింది.మ్యాచ్‌లో పాక్? బ్యాటర్ మునిబా అలీ రనౌట్ వివాదాస్పదం అయ్యింది. పాక్ ఇన్నింగ్స్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి మునీబ్ అలీని థర్డ్ అంపైర్ రనౌట్‌గా ప్రకటించాడు. నిజానికి, క్రాంతి గౌర్ వేసిన బంతి మునీబా ప్యాడ్‌ను తాకి గల్లీలోకి ఎగిరింది.



# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

## మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.

# నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

## టీజర్ విడుదల చేసిన మేకర్స్


నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భారీ ్గ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా వీధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.




# మహానటిలో ఏఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.



# గృహిణి అని గర్వగా చెప్పండి

## నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్

బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది. ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.

# క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం

## జీవితంలో మరవలేని అనుభూతి: తమన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు. తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు. ఇప్పుడు ఆయన బ్యాటింగ్ గురించి సచిన్ కూడా మాట్లాడటం తమన్‌కు మరింత గర్వకారణంగా మారింది. ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రానికి సంగీతం అందించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మార్చిన తమన్, ప్రస్తుతం 'అఖండ 2: తాండవం', ప్రభాస్ 'ది రాజా సాబ్' వంటి భారీ ప్రాజెక్టులకి పనిచేస్తున్నారు. 'ఓజీ'లో తమన్ సంగీతం సినిమా విజయానికి కీలక కారణమైందని దర్శకుడు సుజీత్ ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే.



# ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ

## బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ ప్రకటన




న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఆయన డెడికేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. మరోవైపు నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కి దసరా తర్వాత మరోసారి బ్లాక్‌బస్టర్ హిట్టు ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే 'ది ప్యారడైజ్'లో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685